
జ్ఞాన యోగం

పాటలు,కీర్తనలు

అనుభవ జ్ఞాన దీపిక






సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018642

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీర[illegible]

శ్రీసద్గురుభ్యో నమః.

శ్రీ అనుభవజ్ఞానదీపిక.

ఇది

శ్రీమదద్వైత పరిపూర్ణజ్ఞానానుభవనీయులైన

శనగల కోటయార్యుల ప్రియశిష్యుఁడగు,

వల్లభాపురపు కామదాసుచే.

వ్రాయఁబడి,

గండికోట - ఆపెన్నగారి ద్రవ్యసహాయంబుచే

ప్రచురింపఁబడి,

మచిలీపట్టణమందుండు

చెల్లా నాగలింగశాస్త్రులవారి పుత్త్రుఁడగు

లక్ష్మీనృసింహశాస్త్రిగారి

స్వకీయ శ్రీ.

ఆర్యానంద ముద్రాక్షరశాల యందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

 1916 దీనివెల 0—2—0

1000—ప్రతులు.

అనుభవజ్ఞానదీపిక.

గణనాయకప్రార్థనము.

వసంతరాగము - అటతాళము.

మ్రొక్కెదా మ్రొక్కెదా - శ్రీగణనాథ॥ మ్రొ॥
మిక్కుటమైనపదవి - జక్కనివాక్కులియ్య॥ మ్రొ॥

1 ఆదివేల్పునీవేతండ్రి - భేదములుపీడజేసి।
పాదములుజూపిమున్ను - భక్తులనుబ్రోచినావు॥ మ్రొ॥

2 గణములుచక్కజేసి - ప్రణవమునడపుచున్న।
గణనాథపరముజూపి - కరుణతోడరక్షింపుము॥ మ్రొ॥

3 సోహమునీవేజ్ఞాన - భావముదెల్పినాకు।
మోహముదీసివేసి - మోక్షమొసగిబ్రోవనీకు॥ మ్రొ॥

4 వాసిగానుకొల్లిపుర - వాసుడవైయున్నావు।
దోసిలొగ్గియున్న కామ-దాసుని రక్షింపనీకు॥ మ్రొ॥

గీ॥ ముందునాసహస్రారమ్ము ♦ నందువెలసి
మెండుగావాయువిధమున ♦ నిండివెలుఁగు।
నట్టిగణనాథుఁగొల్వుము ♦ స్వాంతమందు
దళితభవదోషవినుకామ ♦ దాసవేష॥

సరస్వతీప్రార్థనము.

మధ్యమావతిరాగము - అటతాళము.

వాణీనినునమ్మితీ - చతుర్ముఖ - రాణీరక్షింపగోరితీ॥ వా॥ వాణి\
యలినీల - వేణీనత్పుస్తక - పాణీనాజిహ్వాను వసియించిబ్రోవుము॥ వా॥

1 రూపులేవిలేవు - సర్వలోకవ్యాపకమైనావు - ప్రాపునీవని న
మ్మిగొలచితి - పాపములనెడబాపిదయతో నాపలుకులందమృత మొలు
కగ - నాణెముగబలికించుతల్లి॥ వా॥

2 బాటదప్పకయొప్పుగా - జెన్నలరునా- మేటిశిఖరమునదీప్తిగా- కోటిసూర్యులకాంతిచేతను - కోటపేటలునిండివెల్గుచు- మేటిశనగలకోట యార్యుల - మాటనీవైయున్నతల్లి॥ వా॥

3 తల్లిదయజూడవే - దివ్యకల్పక - వల్లీననుగావవే - చల్లగాను కామదాసుకు - కొల్లగానువరమునిచ్చి - యెల్లలోకములందుపున్నమ - వెన్నెలై వెలిగేటితల్లి॥ వా॥

గీ॥ హంసవాహాను రాణి♦నాత్మలోఁదలఁచిన
భవములెల్ల బాపి ♦ పరమపదవి
యందునీదుమనము ♦ నధివసింపఁగఁజేయు
దళితదోషకామ ♦ దాసవేష ॥

అనుభవజ్ఞానతత్త్వములు.

ఆనందభైరవిరాగం - అటతాళము.

ఈశనినునమ్మితీ - అఖిలలో - కేశానినునమ్మితీ॥ ఈశనాభవపాశ ములను వి-నాశనమునొనరించియోగి హృ-దీశనను రక్షింతువనికడు - నాశగొనినాహృదయమందున॥ ఈ॥

1 కామక్రోధములలో - బడనీయక -। కడ తేర్చుముధరలో॥ నామధూపక్రియలు లేక । నీమనిష్ఠలుబొందబోక ఈమహిందగుయచల మున సం।ప్రేమముననైక్యంబు జేయుము॥ ఈ॥

2 వేరుసేయకను - యెఱుకనుగూర్చి - యారుచక్రములను॥ ఆరు మూసిమేనుమఱచి- యారుజోడేనుగులగూర్చి - తీరుగానాసికాగ్రమున- దివ్యముగజెన్నలరునట్టి॥ ఈ॥

3 పంచభూతములను - గుర్తెఱిగియే - వంచన బొందకను॥ అంచితంబుగ నాత్మరాముని - యెంచినామది నుంచివేడితి - ద్రుంచినా కల్మషంబులెల్ల - తూర్యమొందగ జేయుమయ్య॥ ఈ॥

4. అందముగా వేడితి । శనగలకోట। యాచార్యుమదినమ్మితి॥ నందనుడవల్లభాపురవా । న్వయుడగామదాసుడనునిం । పొందగానీపాద పద్మము । లందుటకునై యాశ్రయించితి॥ ఈ॥

గీ॥ భూతనాథుండౌ సర్వజ్ఞ ♦ మూర్తి నెపుడు
హృదయపద్మంబునందుస్మ ♦ రింపుచున్న
నెల్లగలుషంబులనుమాఱి ♦ యించగలపు
దళితభవదోష వినుకామ ♦ దాస వేమ.

కాంభోజిరాగము - అటతాళము.

నందకుమార యా । నంద మొసగి వేగ । ముందుగ నన్నుబ్రోవరా॥ పొందుగమీపాద మందినందుకు వేగ । ముందుగ నన్నుబ్రోవరా॥ నం॥

1 ఇడాపింగళమధ్య - నిడికొనియున్నావు ।
నడినాళమునపొన్న - పొన్నపై వెలయునో॥ నం॥

2 ఆరుచక్రములపై - మేరుశిఖరమునన్న ।
ఓరామబ్రహ్మనా - కారోగ్య మొసగను॥ నం॥

3 నాదుబిందుకళ - భేదము దెలిసియు ;
సాధుసజ్జనులకు - పాదు దెల్పినతండ్రి॥ నం॥

4 భేదవాదములను - పాపులనాగ్రోక్కి ।
బోధరూపకమైన - సాధుభావము జూప । నం॥

5 కోదండపాణినా - కాపాడధరునిచే ।
నేదండనము లేకా - మోదమునొందింపు॥ నం॥

6 కోటిలింగగురుని - గురుకృపగాంచిన ।
మేటికామదాసు - నేటికిబ్రోవవు॥ నం॥

గీ॥ సప్తచక్రంబుల ♦ సరసిజకోటి - నెఱింగి
నిక్కముబట్టిసాక్షి ♦ నెప్పుడును యా
చక్రాధిపతులను ♦ సన్నుతింగావింపు
దళితదోషకామ ♦ దాస వేమ॥

అనుభవజ్ఞానదీపిక.

బిళహరిరాగము - అటతాళము.

కుండలవారము - శివుని - గొల్చుసేవకులము - దండిగదాస సేవకులము॥ కుం

అండపిండ బ్రహ్మాండమునంటక - దండిగ వెలిగే - నిండుజ్యోతిలో - నుండివెలయు బరమాత్మునిగాంచిన॥ కుం॥

1 కుండలుజరచుచునూ - అండముశోధన జేయుచును॥ దండిగ॥ సోహం సోహం బనుచును - నిండిన ప్రణవము - నిత్యముగాంచిన॥ కుం॥

2 ఆధారంబనే భూచక్రమున - ఓదారంబనె కుంభినిమట్టిని - పాదువెలిసియు జతుర్దళమందున - పాకముబట్టిన వాంసనుమరువని॥ కుం॥

3 స్వాధిష్టంబున నారుదళము లా - మోదముతోడ ద్వితీయ చక్రమున - ఆదిసరూపము లేర్పరచినయనాది బ్రహ్మాసన స్వాతిమరువని॥ కుం॥

4 మణిపూరకమున మండివేసికొని - ధణాధణయని దశదళముల మధ్యను। ధణాధణాయని భాండవజరచుచు - మణిలోవిష్ణుని లక్ష్మిని మరువని॥ కుం॥

5 అనాహతంబనె ఆవములోపల - పండ్రెండుదళములు గుణములుగూర్చి - శ్రీనివాసమనె చిహ్నసగాల్చుచు - నెంచి శివునిపార్వతినిక మరువని॥ కుం॥

6 పంచకమలమున పదియార్దళముల - నెంచిచూచి కావిళ్లు గట్టుకొని - యుచితముగ సీయిలలోజనులకు - వాంఛతో జీవుడేటింటను దిరిగెడు॥ కుం॥

7 ఏడుచక్రంబున రెండుదళంబులు - చెడుగుడుగుడి యనిసోహం బ్రహ్మా - దంకీపూజలకు భాండవునోయని - నిండీననాదము మెండుగ మరువని॥ కుం॥

8 కుండలాగ్రమున గురుతునిలుపుకొని - కుండలోన శివలింగముగనుగొని - కూడినమోహము గూలద్రోచికను - బొమ్మలమధ్యను మూర్తినిగాంచిన॥ కుం॥

9 ధరణికొల్లిపర - పురమునసుండిన - గురుపరు కోటయ్యార్యుల

కృపచే - స్థిరముగ కామదాసు హృదయమున - మురియుచు గురుపద మందియుండిన॥ కం॥

గీ॥ ఎంతగాఁ బ్రదికియుండిన ♦ నేమిఫలము
సంతకూటంబు సాధించి ♦ చింతలెల్ల
వీడి పరమాత్మునాత్మలో ♦ వేఁడకొమ్ము
దళితభవదోషవిను కామ♦దాస వేష॥

బిలహరిరాగము - ఏకతాళము.

పంతముఁగాడకుగంతులు వేయకు-మెంతగ బ్రతికేవు-ఓమనసా॥ పం॥
హాత్తుమఱచియు - భక్తినిలిపిన- న్ముక్తినిబొందవె-ఓమనసా॥ పం॥

1 పస లేదు సంసారములోపల - విసుగుచుదిరుగకు మోమనసా దాసుడవై గురుప్రసాదమునకు - దోసిలియొగ్గవె యోమనసా॥ పం॥

2 గాలముమ్రింగిన మీనముతీరున - జాలినిజెందకు మోమనసా వాలాయముగా నాదమువినుచు - గనుగొనిచూడవె యోమనసా॥ పం॥

3 కంఠముపుచ్చిన శుసకముగైవడి - ... బదిరుగకు మోమ నసా - గట్టిగ పెదవులు బంధన జేసియు సోహంబల్కవె యోమనసా॥ పం॥

4 తుద మొదలెరుగని తోప్పింగి మడుగులు - పదురులువదరకె యోమనసా ॥ తొండరపడకను - పొందితూర్యమున - నందముగనుగొను మోమనసా॥ పం॥

5 ఇడాపింగళవివరము దెలిసి - నడినాడిమధ్యగురునాథుని గనవే యోమనసా - వడివడిగా జెడుగుణములువిడచి - శాంభవిగూడవె యో మనసా॥ పం॥

6 మహినిశనగిలకోటిలింగగురు - మహిమనుగనుగానుమోమన సా । ఇహాముమఱచియాకామదాసుహృదయేశునినమ్మవె యో మనసా॥

గీ॥ మాయగుణములెల్ల ♦ మానితేనేగాని
ముక్తిమార్గమునకుఁ ♦ బోవలేవు
అందుకాదిగురువు ♦ న్నాశ్రయింపఁగవలె
దళితదోషకామ ♦ దాస వేష ॥

ఆనందభైరవిరాగము - అటతాళము.

ఎన్నాళ్లుబ్రతికేవు - యేమిస్థిరమిదినీకు - కొన్నాళ్లకో వెళ్ళెదమనసా।
ఉన్న దినములయందు-తిన్నగా గురు జేరి - చిన్న బిళమునుగాంచుమనసా॥ఎ॥
1 ఆలుపిల్లలునీకు - కాలకింకరులనుచు - గేలి జేసిరిబుధులుమనసా।
ఫాలలోచను సేవ - మేలుగా జేసియు - కీలు దెలుసుక యుండుమనసా॥ఎ॥
2 కఫవాతపైత్యముల్ - కప్పిగాబరచేత - తిప్పలనుబడుచుండెమనసా।
కప్పిపెట్టినధనము - చెప్పమని బాంధవుల్ - చేరినిన్నడిగేరుమనసా॥ ఎ॥
3 ఆశలన్నియురోసి - మోసగాండ్లనుబాసి - కేశవునినుతిజేయుమనసా।
నాసికాగ్రముమీద-వాసిగా జేరుకొని-కాశిలోనుండవేమనసా॥ ఎ॥
4 కుండలీమార్గమును-మెండుగా దెలిసికొని-నిండుపరమందవేమనసా।
ఎండవానలచలికి-నుండియుజమకని-దండిబయలునుగాంచుమనసా॥ఎ
5 మేటిశిఖరమునందు-చాటుముగ గూడుకొని-కోటిసూర్యునిజూడుమనసా
కోటిసూర్యులకాంతి-దీటుగా వెలిగేటి-చోటునేమారకేమనసా॥ ఎ॥
6 నామరూపములన్ని నష్టంబు జేసిన-నీమంబు దెలియవేమనసా।
కామదాసుని మొర-ప్రేమతోనాలించి-సస్వరూపముబొందుమనసా॥ఎ॥

గీ॥ మహితమాపరంజ్యోతి భ్రూమధ్యమందుఁ
గాంచితన్మయత్వంబునఁ గ్రాలుసట్టి
యనఘచరితులకేదోష మంటఁబోదు
దళితభవదోషవినుకామ దాసపోష॥

బిళహరిరాగము - అటతాళము.

ఆటలాడించునోయమ్మా - సద్గురుబ్రహ్మం - బాటజూపించునే కొమ్మా॥ ఆటలాడించును ఆత్మలన్నిటాను నాటకుడాడించు - నాటరీతిగ బొమ్మ॥ లాట॥

1 అన్నిటినంటినాడమ్మా- సద్గురుబ్రహ్మం-మున్నె తానైయుండు కొమ్మా॥ పన్నగతామర - మున్నె జలమంటనట్లు - యెన్నెన్నో రూపులై-యున్న పరమాత్ముడు॥ అ॥

2 మాటిమాటికిబల్కునమ్మా - సద్గురుబ్రహ్మం - మేటిశిఖరము

నంటుకొమ్మా॥ బూటకంబులనెల్ల - నాటకంబులగురు - వాటముగను చర్మ - నాటకబొమ్మల॥ నా॥

3 కోటియార్యుల వేదుమమ్మా - సద్గురుబ్రహ్మాం - పీఠాపై గూర్చుండుకొమ్మా॥ సాటిలేనట్టియా - మేటికేవలాత్మ - నాటికామదాసు నూటిదప్పకనిల్పి॥ ఆ॥

గీ॥ కన్నులమధ్యను ♦ చిన్నదానినిఁగూడి
పొన్నక్రిందఁబాన్పుఁ ♦ బొందుపఱచి
యున్నఁగన్నముక్తి ♦ యొప్పుగాఁగలదయా
దళితదోషకామ ♦ దాసవేష॥

కాఫిరాగము - అటతాళము.

చిన్నదీబల్ వన్నెదీ - అది-యెన్న శక్యముకానిదీ।
కన్నులాకునమహానుసు - చిన్నబిళేమునున్నదీ॥ చి॥

1 అందమైనచిన్నదీ-బల్-పొందికగూర్చున్నదీ।
ముందుగాగురుజేసువారికి - మోక్షమొసగెదనన్నదీ॥ చి॥

2 ఒంటిస్తంభముమేడలోపల - జంటలేకయున్నది।
అంటియంటకజగములెల్ల - నంటితిరుగుచున్నదీ॥ చి॥

3 కన్నెప్రాయముచిన్నది - అది-అన్నెమెఱుగకయున్నదీ।
పన్నగేంద్రునిపడిగెనీడను - పొన్నపైగూర్చున్నదీ॥ చి॥

4 కాంతితిమిరముగానిదీ - సుహా-ఘనులకునైనదీ।
మంతనంబునజింతమాన్పె - వింతపల్కులచిన్నదీ॥ చి॥

5 వాదభేదములేనిదీ - సోహమనుచునుయున్నదీ।
సాధుసద్గురుకోటిలింగము - దాలినశక్తైయున్నదీ॥ చి॥

6 కామదాసుకుపరముజూపిన - రామబీజముచిన్నదీ।
కామరహితులగాంచిమోహము - గాంచునట్టిచిన్నదీ॥ చి॥

గీ॥ కొంకక్కబోనుజొచ్చి ♦ చిక్కినచందాన
మిక్కలాశఁబొంది ♦ తిక్కనరులు
దిక్కుఁగానలేక ♦ తిప్పలుబడుచుండ్రు
దళితదోషకామ ♦ దాసవేష॥

అనుభవజ్ఞానదీపిక.

వసంతరాగము - అటతాళము.

ఎందుకే నీకిట్టిమోహము - ఓవెఱ్ఱిమనసా॥ ఎం॥

ఎందుకే నీకిట్టిమోహము - సందుదెలిసి ముందునీలో నందనూని గాంచివేడవే॥ ఓవెఱ్ఱిమనసా॥ ఎం॥

1 ఇల్లునాదని మెప్పుకోరాకే - ఓవెఱ్ఱిమనసా - పిల్లలబాంధవులజేరకే। చల్లలోనవెన్నవలెను - నుల్లమెల్లదరచవలెను - కొల్లగాను నల్లనయ్యను - మెల్లగానుగోలచివేడవే యోవెఱ్ఱిమనసా॥ ఎం॥

2 శుక్తిరజితాఃమనుచువేడాకే - ఓవెఱ్ఱిమనసా। భుక్తికొఱకు జింతసేయాకే॥ భక్తినిలిపియుక్తిదెలిసి - శక్తికొలదిమదిసిగురుని। ముక్తినొసగను ముందువేడావే - ఓవెఱ్ఱిమనసా॥ ఎం॥

3 అండపిండము మాయాననే - ఓవెఱ్ఱిమనసా। యొండమావులను చునమ్మావే॥ ఆడదిమగవాడుగాక - యేడజూచినసందులేక। నిండియున్న దండిబయలు - మెండుగానుగాంచి గవయావే। ఓవెఱ్ఱిమనసా॥ ఎం॥

4 గురుప్రకాశకోటియ్యార్యునీ - ఓవెఱ్ఱిమనసా। గురుతుగాను గొల్వ మదిబూనీ॥ గురుడు పరబ్రహ్మమనుచు - గురుతుదెలిసి కామదాసు। గురువరేణ్యునిమరుగుజేరెను - ఓవెఱ్ఱిమనసా॥ ఎం॥

సీ॥ స్థిరాత్ముండనై గురు♦వెంతజేసి
ముక్తిమార్గంబునకు గల్గు♦మూలమెఱిగి
ధన్యుడవుగమ్ము తత్ప్రసా♦దమ్ముచేత
దళితభవదోష వినుకాము♦దాసవేష॥

ఆనందభైరవిరాగము - అటతాళము.

శ్రీకరముగ బ్రపంచమన్నగు - చీకటేమిగురువరా।
ప్రాకటంబగు నెఱుకచేష్టలు - వరమొప్పగ శిష్యుడా॥ శ్రీ॥

1 నాకారమటుంటి దేమి - దేమిటో సద్గురువరా।
సాకారము సోహంభావము - జూచి తెలియర శిష్యుడా॥ శ్రీ॥

2 నిరాకారంబున్నదంటిరి - నిశ్చయంబెటు గురువరా।
నిరాకారము రూపులేనిది - నిలిచి తెలియరా శిష్యుడా॥ శ్రీ॥

3 ఏవిధంబున నిరాకారము - జెందవచ్చును గురువరా ।
తవిలిపంచబంధములను - ద్రుంచగల్గిన శిష్యుడా॥ శ్రీ॥
4 పంచబంధములనగ నేమిటో - తెలియజెప్పుము గురువరా ।
ఎంచశక్యముకాదు పూర్వపు - జన్మదల్పుట శిష్యుడా॥ శ్రీ॥
5 తర్వాతనుబంధమేదో - త్వరగ దెల్పుము గురువరా ।
మర్వుచును తలిదండ్రులనుకొని - భ్రాంతిజెందుట శిష్యుడా॥ శ్రీ॥
6 ఉన్న మూడోబంధమేదో - ఆనతీయుము గురువరా ।
పన్నుగా యోనిభవమనుట యు-బద్ధమగురా శిష్యుడా॥ శ్రీ॥
7 అన్న సమ్మతి నాకుదెల్పవె - నాల్గోబంధము గురువరా ।
ఎన్న లేకను పంచబంధము - లున్నవనుటరా శిష్యుడా॥ శ్రీ॥
8 ఇంకనేబంధమ్ములున్నవో - విప్పిచెప్పుము గురువరా ।
ఇంకజన్మంబున్నదంచును - యెన్నుటొక్కటి శిష్యుడా॥ శ్రీ॥
9 మించియున్న సంచితాలవి - యెట్లుద్రుంతును గురువరా ।
మంచిసద్గురుసేవచే - నశించిపోవుర శిష్యుడా॥ శ్రీ॥
10 పంచబంధములణచినను నా-పైనినేమిక గురువరా ।
మంచి తేజము వెలుగుచున్నది - పొంచిచూడర శిష్యుడా॥ శ్రీ॥
11 మేలుగా రేచకముపూరక - కుంభములెటు గురువరా ।
గాలిపోకలాపినిల్పె - క్రమము తెలియర శిష్యుడా॥ శ్రీ॥
12 మూలముద్రాభావమేదో - ముందుదెల్పవె గురువరా ।
వాలుగాగాటూకపక్షుల - గదియమట్టర శిష్యుడా॥ శ్రీ॥
13 అంతరార్థముదెలిపిభక్తుల - చింతదీర్పుము గురువరా ।
ఉత్తబట్టబయలుకంటె - నేమిలేదుర శిష్యుడా॥ శ్రీ॥
14 రహస్యమొసగిన రామతారక - కోటిలింగ గురువరా ।
ఇహాముగోసి కామదాసునై - యెలమినుండర శిష్యుడా॥ శ్రీ॥

గీ॥ హృదయమందుఁగురునిఁ ♦ జెదరకుండఁగఁబట్టి
పదిలముగఁ జరించు ♦ పరమపురుషుఁ
డవనిలోన సచ్చి♦దానందుఁడైవెల్గు
దళితదోష కామ♦దాసవేష ॥

అనుభవజ్ఞానదీపిక.

ఆనందభైరవిరాగము - అటతాళము.

గురుర్బ్రహ్మాగురుర్విష్ణు - ర్గురుమహేశ్వరుడని - గురుతువదలక యుండుమనసా। గురువుసాక్షాత్పరబ్రహ్మాబటుంచును - గురుతేజమందవే మనసా॥ గు॥

1 మాటలాడకనీవు - బూటకంబులుమాని - నాటకాధరుగాంచు మనసా। కోటపేటలుదాటి - వాటముగనీముఖ క-వాటమునజూడవే మనసా॥ గు॥

2 పరభామలనువలచి - పరద్రవ్యములగోరి - పరులదూషించకే మనసా। శరణాగతత్రాణ-బిరుదుగల్గినగురుని-సేవయేమారకేమనసా॥గు॥

3 అష్టగజములద్రుంచు - కష్టమనియెంచక - సృష్టిలోబడిపోక మనసా। అష్టదళపద్మమున- నిష్టతోజేరుకొని-యిష్టము [illegible]మనసా॥

4 గంగయమునలమధ్య - సంగమ[illegible] [illegible]యుండు మనసా। పొంగు[illegible] - మందిరంబున [illegible] - [illegible]లను బట్టవే మనసా॥ గు॥

[illegible]లయందు - నాశమునుగుర్తెరిగి - కాసనాస్థానువు నుమనసా। [illegible]పండని భయముజెందకనీవు - భ్రమయేలనే వెఱ్ఱి మనసా॥ [illegible]

6 శక్తినుయమనుమ నా-శక్తిబొల్లకనీవు - ముక్తిగోరుచునుండు మనసా। యుక్తిదెలిసినవారు - శక్తిరజితంబని భ్రాంతిజెందరువెఱ్ఱిమనసా॥

7 పంచభూతమయంబు- ప్రాపంచమాయనీ - సంచితాలనినమ్ము మనసా। నిశ్చయంబుగ గగనశూన్యమనియెంచియు - వంధ్యసంతతినమ్ము మనసా॥ గు॥

8 ముద్రలభావము - మూలంబుదెలిసియు - చిద్రూపమునువెల్గు చిన్మయునిజూడవే మనసా। భద్రముగశాంభవీ - ముద్రభావముదెలిసి- బుద్ధినిలుపుండవే మనసా॥ గు॥

9 నడినాళమునవెల్గు నాగస్వరూపుని - మురియుచునుజేరి ని-శ్చయముగానుండవే మనసా। వడివడిసద్గురు కోటిలింగార్యుచే - గేవలాత్మ మబొందుమనసా॥ గు॥

10 శుకమునుగాక య-శుకచిత్కళాతీత-భరితమైనీవుండుమనసా।
స్థిరముగాకామదాస హృత్కమలమందున-స్థిరభావమందవే మనసా॥గు॥

గీ॥ చల్లలోనవెన్న ♦ సమరసమైనట్టు
ఉల్లమెల్లఁదరచి ♦ యెల్లనరులు
నచలులగుచుఁగేవ ♦ లాత్మఁగానఁగవలె
దళితదోషకామ ♦ దాసవేష॥

బిళహరిరాగము - అటతాళము.

గురునిగనవలెరా - సద్గురుని సేవవలెరా।
గురులోనదేజస్సు - గుర్తిసిల్పవలెరా॥ గు॥
1 పంచభూతములను - వర్జించవలెరా।
సంచితములద్రుంచి - సముఖంగావలెరా॥ గు॥
2 వాదభేదములను - వదలుకోవలెరా।
నాదబ్రహ్మమునను - నాటించవలెరా॥ గు॥
3 నాలుగుపీఠల - నడుమకొట్టిడిరా।
కొట్టిడిలోపల - కోమలున్నదిరా॥ గు॥
4 మూడుమూలలపెట్టె - మూతదీయవలెరా।
వేడిమూతదీసినె పెట - భూతమున్నదిరా॥ గు॥
5 భూతమునెత్తిన - జ్యోతియున్నదిరా।
ధాతశంకరవిష్ణుల్ - దంచిచూచిరిరా॥ గు॥
6 ముందుగాననిలచి - పొందియున్నదిరా।
ఎందుజూచినగాని - యేమిలేనిదిరా॥ గు॥
7 అందునిందునజూడ - నంటియున్నదిరా।
సందుదెలిసినవారి - కందియున్నదిరా॥ గు॥
8 సత్యముమదినిల్పి - నిత్యంగనవలెరా।
అ-సత్యదేహముమీద - నాశవీడవలెరా॥ గు॥
9 ఇంటిలోపలబుట్టి - జంటబాయకురా।
సాము-నరసింహాచార్యగురు - గూడవలెరా॥ గు॥

10 జంటాకోపులనడుమ - జంటితేనేయురా ।
అంటికామదాసు - మింటాజేరేనురా॥ గు॥

గీ॥ సాధుపురుషులపదసేవ ♦ నల్పుచుండి
వాదభేదంబులెల్లను ♦ వదలివేసి
నాదబిందుకళలకాది ♦ పాదెఱుఁగము
దళితభవదోషవినుకామ ♦ దాసవేష ॥

బిళహరిరాగం - ఆదితాళం.

మంచిదీమంచిదీమంచిదీ - సద్గురునిసేవా । మ-దురునిపూజ॥మం॥
1 మంచిదిమంచిదిమంచిది - యుంచితముగనాత్మలోపల । సంచితములానుద్రుంచి - మించియున్నవెల్గునంటుట॥ మం॥
2 కోపతాపములనొందక - రూపములేకుండగోసి ।
పాహాలనడుమనువెల్గె - నాపోజ్యోతినిజూచుచుంట॥ మం॥
3 ఫాలాభాగమందులీలా - వాలాలాడుటానుగాంచి ।
మేలుగానుప్రణవనాద - మాలకించిలీలామగుట॥ మం॥
4 కోటిలింగగురుసూక్తులు - కామదాసుహృదయమందు । నాటిమేటియచలభావము - సూటిగానుబొందియుంట॥ మం॥

గీ॥ కన్నులకుమధ్యపున్నమ ♦ వెన్నెలందుఁ
జిన్నబిళమునవెలుఁగొందు ♦ చిన్మయాత్ముఁ
గాంచిముక్తుండవగుము మో♦గమ్ముచేత
దళితభవదోషవినుకామ ♦ దాసవేష ॥

నాటరాగం - అటతాళం.

వెయ్యరాబంధము-వెయ్యరా - సద్గురునిమరువక । దుర్గుణములాకు॥ వె॥ వెయ్యరాసద్గురునిమరువక - తియ్యరాయిలమోహజాలము। చెయ్యనానీమానసంబున - జెయ్యరాపరశివునిపూజ॥ వె॥
1 కోయరా-నీమొద్దుగుణములు - రోయరా - సద్గురునిమరువక కోయరా-కోపము - పీడరా । నయమునను భ్రూమధ్యసూత్రము - భయ

షుషంతయువీడిసీలో - రయమునసుముక్కంటిలోపల - జయముగా వెలుగొందుకళగని॥ వె॥

2 వెయ్యిరేకులనడుమరా - వెయ్యివిధముల - దృక్కుజెదరక నిల్పరా - అయ్యమీదను-భక్తినిల్పియుండరా - అయ్య చెప్పినద్వాదశాంతరి - చయ్యనాపతియించుకొనుచు - గయ్యముడిగిశోడశాంతరి । ఘనమహిమచింతానుద్రుంచి॥ వె॥

3 అమ్మరా-సద్గురునిపాదము - నమ్మరా-సజ్జనులకు॥ అ॥ ఇమ్ముగానునిడాపింగళ - వివరమంతయుదెలిసిబాగనమ్మితిగ సహస్రారమందున నమ్మిబ్రహ్మముధావుగన్గొని॥ వె॥

4 అందునూ-ఇందునమోక్షము - జెందునూ - ఆనందమునగురువాక్కునమ్మిన॥ అం॥ అందుకై నేనచ్చుకోల - రామయార్యులకరుణచేనా-నందమొందినకోటయార్యుల - జెందినకామదాసుకీతిగ॥ వే॥

గీ॥ వెలయునాయిడాపింగళ ♦ విడిదిజేరి
నాడినడుమనువెలిగేటి ♦ నాతిఁగాంచి
మేడఁగోన్కియాయ ప్ర♦మేయుఁగనుము
దళితభవదోషవినుకామ ♦ దాసవేష ॥

సౌరాష్ట్రరాగం - అటతాళము.

పల్కవేమేభగవతీ - పరమందున॥ ప॥
1 పల్కవేమేభగవతి - యల్కలేలనునాపై ।
ముల్కనవ్వులమోము - గుల్కుచునుజూపించి॥ ప॥
2 ముందుతారకమంత్ర - మందియమనస్కమై ।
పొందుతూర్యమునీవై - సందులేకనునిండి॥ ప॥
3 ఆరుమేడలపైన - మేరుపర్వతమూన ।
కేరుచుసద్గురునిజేరి సోహమునీవై॥ ప॥
4 చతురాగ్రమునందు - పశ్చిమవీధిలో ।
నిక్షేపమూగవెల్గుసాక్షి భూతమునీవై॥ ప॥
5 సన్నబిళంబున - పున్నమవెన్నెవై ।
తిన్నగవెల్గుచు - వన్నెలుమించినదేవి॥ ప॥

6 పదునాల్గుభువనముల - కాధారమైయున్న ।
నాదాస్వరూపిణి నమ్మితినోయమ్మా॥ ప॥
7 కామదాసునికూర్మిగాచీనాకోటయ్య ।
స్వామినివలచిన - జననీనమ్మిననాతో॥ ప॥

మధ్యమావతిరాగము - అటతాళము.

చిన్మయునిగూడ వేడీనా-నీవు-సన్మార్గమునదిరుగుతోవా॥ చిన్మయుని గూడియా - చిన్న బిళమున జేరి-తిన్నగా వెలిగేటి - పన్నగేంద్రునిగూడి॥ చి॥

1 ఆరుగుణముల స్నేహమువిడువు - నీవు-హరిహరాదులభ్రాంతులువిడువు-హరిహరబ్రహ్మాది - అమరేంద్రులెల్లను _ పరమగురుడేయని వివరిగ దెలిసికొని॥ చి॥

2 దుర్జనులతోపొందుమానుము - నీవు-సజ్జనులస్నేహంబుపూను॥ నిర్జరాదులెల్ల - తపసులు జేసియున్న - ధూర్జటిని సేవించి - వర్జితదోషులైనారు॥ చి॥

3 కాయము స్థిరముగాదో - నీకు _ ప్రాయమునిల్వదనిదల్చి॥ కాయంబులోన-సదుపాయమునుదెలిసికొని _ ధీయుతుడవగుచునా - గాయత్రినిపఠియించి॥ చి॥

4 మెండుగను మనసును దండనసేను - నీవు - దండిగురుని జేరవలెను - నిండినపరమాత్మ - మెండుగా జేసుకొని - అండములదైవాన్ని - కుండలి - గలిసికొని॥ చి॥

5 దీక్షగట్టిగబూనవలెను - నీవు-సూక్ష్మదర్శనము జేరవలెను॥ అక్షిలోపల - నాదబిందుసృష్టి - సాక్షిభూతునిగూడి - మోక్షమును బొందుచు॥ చి॥

6 పరిపరిగుణములనుగ్రుక్కి - నీవు-పరమార్గమును చాలగానమ్మి॥ స్థిరభావమునునమ్మి - ధరకామదాసుడు - గురుకోటయార్యులను _ మరుగూనజేరుకొని॥ చి॥

పలలు - నాదనామక్రియరాగము - అటతాళము.

యోగములో - మానసమున _ నొప్పుకానుసమ్మినాను । భోగి

నీరో వేకారావమ్మా - ఓముక్తికాంతా - భోగత్యాగా యోగామొసగవే॥ ఓముక్తికాంతా॥

1 ఈషణత్రయమ్ములాను - పీడజాలకానునేను - మోసపోయి యాశాజెందితి - ఓముక్తికాంతా - దోషరహితుని జేసి-బ్రోవావే॥ యో॥

2 అంటూముట్టూలేనిబాలా - జంటపిల్లలైదుయానే - ఒంటదెలిసి - వెంటతిరుగూను-ఓముక్తికాంతా-కంటిపాప-నంటితిరుగునూ॥ యో॥

3 కోటలారుదాటవలెను - బాటజూపెవారెవరు నూటిగాను నాతోజెప్పవే-ఓముక్తికాంతా - ధాటిమీరంగ నిన్నె నమ్మితి॥ యో॥

4 కుండలీస్థానమందూ - గంధతుమ్మెదగుంపులు - మెండుగానురొదనుజేమా - ఓముక్తికాంతా-గండికోటలు-కలసి బుచ్చెనూ॥ యో॥

5 ముక్కుకొనసూటి-చూడ-చక్కసిగోపుమున్నది-సుర్ఘ్నవాతో నెంచిచూచితే-ఓముక్తికాంతా-ముక్కునలెనేభాగ్యమున్నదా॥ యో॥

6 గట్టుమీదనొక్కనికి - కేకావేయగానురాచి గుట్టుదెలిసినట్టు మీరెనూ - ఓముక్తికాంత నిష్ఠతోడుతనన్ను చేసితి॥ యో॥

7 స్థూలదేహమందునిలిచి - కీలుదెలిసివాలలాడిమేలుదెలిసిజోల పాడితి - ఓముక్తికాంతా - కలకంఠునికియిరగగానో॥ యో॥

8 పంతమూడీగుణసితో - పంతకారిబ్రహ్మరాత - చింత దీర్చుమనివేడితి - ఓముక్తికాంత-అంతటోనెచింతడీగెనూ॥ యో॥

9 కోటియొకటికొమ్మయెక్కి - నూటికోనొంటతగొట్టి ధాత వ్రాతతానతీసెను - ఓముక్తికాంత ధాతదైవము - ధరణినివేసు॥ యో॥

10 కుంటూవేసి-గుసగుసయిష్టా - జంటతామునంటుపెట్టి - ఒంటి దెలిసిపైరుపెట్టెరు - ఓముక్తికాంత-పంటపండి-అంగావడలెనూ॥ యో॥

11 మట్టికుండజాలోపలాను - దిట్టమైనచిలుకలైను - గుట్టుతోడుత గురునిచేరెనూ - ఓముక్తికాంత-పట్టుబోతేబయలైనిలచెను॥ యో॥

12 స్వానుదేహమూనచేరి - స్వానుభూతిమేనబూసిధ్యానముద్ర లోనజూచితి - ఓముక్తికాంత-కానరానికన్నెయున్నదీ॥ యో॥

13 కన్నెతోడగలసినవారు - మొన్నటికిపుట్టబోరు నన్నుతొంగి యొకన్నెపునివేగా-ఓముక్తికాంతా-తన్నునిన్నుమఱచిపోవలెగా॥ యో॥

14 నిర్గుణబ్రహ్మమునందు - నిర్వికల్ప సమాధిలో నిలిచినిన్ను
సన్నుతించితి - ఓముక్తికాంతా-తలచిధర్మపదవి జెందితి॥ ఓ॥

15 ధరణికొల్లిపురమునందు-ధాముడైనకోటయగురుని-కరుణచే
తకామదాసుడై- ఓముక్తికాంతా-నిన్నుగాంచిసంతసించితి॥ ఓ॥

రేగుప్తిరాగం - అటతాళము.

తారకమునుజదువండీ - గురుని - కోరిభజించిగనుండీ-సద్గురు॥ తా॥
తారకమునుగురి - దగిలి తెలిసికొని - కోరికల్లనుగోసి వేసికొని - దార
కాంతలనుజూచితల్లులని - పారమార్థికముశోధన జేయుచు॥ తా॥

1 అండజయానుని జేరి-మెండుబ్రహ్మాండంబునుదగమీరి- మొండి
మానసము - జెండియునిర్గుణ - పండితులైనయమ - దండన లేదట॥ తా॥

2 మింటికిమంటికిరెంటికినడుమను - అంటకయున్నది - యొంటితా
రకము - ఇంటిలోననా రెంటికిబైగా - గంటితోజూచి-జంటబాయక॥ తా॥

3 ఇడాపింగళనుజోడుగూడుకొని - నాడినడుమగురుజాడలుగను
గొని మోడివేసికొని-కోడెపాముకు-జోడులేకయూడించుమార్గమున॥ తా॥

4 రాక్షసగుణములుకాల్చివేసికొని - సాక్షిబెట్టిపరదీక్షబూను
కొనిపక్షివాహనునిపంకజనాభుని-చక్షులమధ్యమ వీక్షించియుగురు॥ తా॥

5 తన్నుయధార్థముగా- దెలియవలెను- తాబ్రహ్మమైనిల్వవలెను
చిన్నవాండ్లమని-చిత్తములోపల-నెన్నదగదనే - సన్నదికసపర॥ తా॥

ఇట్టితారకముపట్టిముందుగా - పుట్టుచావులు లేవునిజముగా॥ వట్టి
దనకను కోటయ్యగురుడు - గట్టికామదాసుకుజెప్పిన॥ తా॥

గీ॥ దారసుతమిత్రమోహాబ్ధిం దవిలినరుఁడు
పారమార్థికచింత సపరుఁడుఁగాక
దాఁటఁగాకయముని బాధలకుఁజిక్కు-
దళితభవదోషవినుకామ దాసవేష ॥

వసంతరాగము - అటతాళము.

పోతదీ - పగిలి - పోతదీ - ఇదిపచ్చికుండ॥ పో॥
1 పోతదీ యిదిపచ్చికుండ - పాతకంబులు జేసిమెండుగ।

మాతదీసి చెప్పకుండగ - దాతశంకరదలచకుండ॥ పో॥

2 ఆలుబిడ్డలయాసగలిగి - చాలమోహములోనమునిగీ ।
వాలలాడుచు నీదులాడి కాలమెల్లనేలగలపి॥ పో॥

3 ఊరులోనోయడవిలోనో - దారసుతులచెంతనో ।
దారిలోనో యింటిలోనో - జేరివిడచిదేహినీతా॥ పో॥

4 ధనముధాన్యము జేర్చుకొని - బహుదినదినంబు లుందుననుకొని ।
సున్న జేసియన్ని యాశలు - గ్రన్నసమంటిలోగలిపి॥ పో॥

5 కోటపేటలు యేలుచును - మాటతప్పబలుకుచును ।
బూటకంబునబుద్ధినిల్పుచు - నాటకులనెరనమ్మినమ్మి॥ పో॥

6 తొమ్మిదిచిల్లులబాన - నమ్మదుర యెంతజెప్పిన
కొమ్మునాదములోననువ్న - సొమ్ములెత్తుకచూడకుండ॥ పో॥

7 ముందుగశ్రీకోటసూర్యుల - పాదమందికామదాసు ।
సందుదెలిసిదేహభ్రాంతిని - పొందుగా దానందెపరము॥ పో॥

గీ॥ ఆత్మలోనజ్యోతి ♦ యమరనలింగంబు
మత్తుఁదెలిసిగురుని ♦ మదినిసలిపి
యాత్మనుంబరమాత్మ ♦ నైక్యంబు జేయరా
దళితదోషకామ ♦ దాసవేష ॥

ఆనందభైరవిరాగం - అటతాళము.

ఆహాజ్యోతినిజూతమమ్మా - కన్నులమధ్య - జ్యోతివెలగుచుండు కొమ్మా - ఆహాజ్యోతినిజూతా - మాత్మలోదప్పక - ప్రాపించినెన్గేటి యాపరంజ్యోతిని॥ ఆ॥

1 కుదురుగురుతు లేనిదమ్మా-బహు- గోప్యమైయున్న దేకొమ్మా -కదలదుమెదలదు - మొదలుతుదయు లేదు - అదరాదుబెదరాదు - ఆది పరంజ్యోతి॥ ఆ॥

2 సత్తుతానై యున్నదమ్మా - పొత్తునజూడ-చిత్తుతానై యుండు కొమ్మా - సత్తుచిత్తులరెంటి - సమరసముదెలిసితే - పత్తిరేకనువెల్గు పొత్తుమరచియుపరమ॥ ఆ॥

3 రూపాము లేనిదోయమ్మా - సర్వ - వ్యాపకమైనదేకొమ్మా
పాపాలనడుమను - పరిపూర్ణముగజ్యోతి - రూపామేమెఱుగక - దీపించు
చున్నట్టి॥ ఆ॥

4 అంగముంలోననోయమ్మా - జూడ - లింగమె వెల్గునేకొమ్మా
గంగయమునలమధ్య నంగానసర్వమై - నంగమేమియు లేక - పొంగు
చునున్నయా॥ ఆ॥

5 అండపిండములయందమ్మా-జ్యోతి- నిండి వెలుగుచున్నదమ్మా
మొండిమూనసాము-చెండియునిర్గుణ_దండిగసోహమనిమొండుగబల్కెటి॥ఆ॥

6 పరమార్థమైయున్నదమ్మా - వేరే- పరిపరిగతులేలాకొమ్మా
గురుకోటిలింగమ[illegible]ధరి కామదాసునకు-స్థిరమనిజూపిన పరదేశమార్గమున॥

గీ॥ దేహమెల్ల సాక్షి ♦ తేలిపోవకమున్నె
సోహమనుచుంబరముం ♦ జూడవలయు
దేహముడుగనంత _ దేశ్యమైపోదువు
దళితదోష కామ ♦ దాసవేష॥

శుద్ధకాంభోజిరాగం - అటతాళము

చుట్టులింగముదిరుగుచుండగ - నట్టనడుమను మేల్మిబంగరుఛాయ
గలిగినచిన్నదీ-మాటకుమాటకుబరముంజూపునుమరముంజంగముచిన్నదీ॥

1 ఆటపాటలనంటకెప్పుడు - మింటిమీదనెయున్నదీ।
బూటకంబులు-నాటకుండగ-పాటపాడుచునున్నదీ॥ చు॥

2 కంటికిసడుమనుజంట లేకను - యొంటరిగదానున్నదీ।
ఇంటయింటననేకసారులు - యెపుడుదిరుగుచున్నదీ॥ చు॥

3 మూడురంగులమేడలో జల-క్రీడలాడుచునున్నదీ।
నేడుశనగలకోటసూర్యులు - వాడుచున్న చిన్నదీ॥ చు॥

4 దోసిలొగ్గినకామదాసుని - గాసిమాన్పినచిన్నదీ।
వాసిగాపరశివునిపాదము - లందజేసియున్నదీ॥ చు॥

గీ॥ ముందుగురుమూర్తిపాదంబు ♦ లందిపివపం
బొందుగానష్టగజముల ♦ పొగరణంచి

చిన్మయాకారు నెపుడు వీక్షించుచుండు
దళితభవదోషవినుకామ ♦ దాసవేష ॥

ముఖారిరాగము - ఏకతాళము.

లేదు లేదుజన్మ - చిన్మయుని జేరితే॥ లే॥

లేదు లేదుచిన్మయుని జేర - పాదు తెలిసి యోంకారముతానై - నాదమఖండమ-శోధన జేసిన॥ లే॥

1 పొందుగాను తారక-మందియుపిదప-అందుగని వెన్నెల - నాదబిందుపాదు తెలిసి-భేదావాదములణగద్రొక్కిన॥ లే॥

2 మూటిసీమరువక - ముమ్మూర్తులమైన - చోటునేమారక-మూటి నారిటిగెల్చి యావల-కోటిసూర్యులకాంతిగలిసిన॥ లేదు॥

3 గట్టిగా పెడవులు - బంధన జేసి - గుట్టు దెలిసి మదిలో। కొట్టివేసి యింద్రియములన్ని - గట్టిగా కాటూకపక్షులపట్టుకొనే యాక్రమమునె ఱింగిన॥ లే॥

4 ఫాలభాగమునందూ- కోటయ్యగురుని- లీలమరువకముందూ॥ వాలలాడుచు-కామదాసు - మేలుగాగురుపాదముంది - చాలా తెల్విలోలుడైనా॥ లే॥

గీ॥ ఉదరమునను౦డిజీవుండు ♦ గుదమునంటి
వెనుకముందుసహస్రార ♦ వీక్షకరుగు
నాదిలో జన్ము నేమార ♦ కాత్మయందు
దళితభవదోషవినుకామ ♦ దాసవేష॥

భూపాలరాగం - అటతాళము,

హరిహరిఓజీవ - అన్నిజన్మములా - ఈరీతిజన్మించిపోరుజేసియుగురు - దారిలోగనుగొంటిమేలుకో - హరి-అంసోహమునగురుని - పాదాబ్జములనెపుడు - నెఱిగి సేవించితి-అంసోహమనిజీనా॥ మేలుకో॥ హ॥

1 ఆధారచక్రమున - నాల్గుదళములమధ్య - పృథివీతత్వము క్రియా - శక్తివేగముగాను మేలుకో - ఆదిలోనేగురు - చాలగణపతికారు - వందలప్రణవాము - లప్పణమును కేసి - అంసోహమనిజీవా మేలుకో॥ హ॥

2 స్వాధిష్టచక్రమున - నారుదళములమధ్య - ఉదకతత్వముజ్ఞాన శక్తివేగముగానుమేలుకో - ఆదిబ్రహ్మసరస్వతికారువేలు-ప్రణవమర్పణ జేసి - అంసోహమనిజీవామేలుకో॥ హ॥

3 బీజాలుపదిమణి - చక్రములోపల - తేజోతత్వముయిచ్ఛాశక్తి. వేగముగానుమేలుకో - బాజారులకునాధు - డౌలక్ష్మీపతివిష్ణు - కారు వేలప్రణవ - మర్పణముగజేసి - అంసోహమనిజీవామేలుకో॥ హ॥

4 అనాహతచక్రమున - పదిరెండుదళములు- అనాదిశక్తివాయు తత్వమువేగిమేలుకో - ఆనందమునజూడు - మహాదేవగారికి - నారువేల ప్రణవమర్పణముగి జేసి - అంసోహమనిజీవా॥ మేలుకో॥హ॥

5 విశుద్ధచక్రమున - విభవమైపదియారు - దళములుపరాశక్తి - ఆకాశతత్వముమేలుకో - వాసిగానుసదాజీవునకువెయ్యి - ప్రణవమర్పణ జేసి - అంసోహమనిజీవామేలుకో॥ హ॥

6 ఆజ్ఞేయచక్రమున - హంసతోగూడిన - అంగనమణిజీవా - తత్వముశివశక్తిమేలుకో - గంగాయమునలమధ్య-శృంగారముగరెండు - బీజములప్రభో - ఆత్మకునొకవెయ్యిప్రణవమర్పణజేసి - అంసోహమని జీవామేలుకో॥ హ॥

7 సహస్రారచక్రమున-వెయ్యిదళములమధ్య - మహాశక్తిమూల ప్రకృతితత్వమువేగామేలుకో - సోహమైరాంబిజా - మూడుకోటిలింగ - గురువునకువెయ్యిప్రణవమర్పణజేసి - అంసోహమనిజీవామేలుకో॥ హ॥

8 వెలసియిరువదొక్క - వేలనారునూరు - ప్రణవమై శనగల కోటిలింగాచార్యమేలుకో - వల్లభాపురపుకామ♦ దాసుహృత్పద్మమున- జీవుడై భావింప-దేవుడై పరమూన-అంసోహమనిజీవామేలుకో॥ హ॥

సీ॥ గురువుసూక్తియందు ♦ గుఱినిల్పిసిలోనం
తెలుగుదుర్గుణములు ♦ చెండివేసి
పరమవెల్గుంబట్టి ♦ ప్రమదంబునొందరా
దళితగోపకామ ♦ దాసవేష ॥

అనుభవజ్ఞానదీపిక.

హిందుస్థానికాఫీరాగం - ఏకతాళము.

మంగళహారతి.

మంగళమనిమంగాళమని - మంగళామనిపాడరే - శ్రీరామగురునకూ - అంగసంగములేకవెల్గు - నాత్మారామునకూజయ॥ మం॥

1 స్థూలదేహమెల్లముందు - చాలపళ్లెమొకటిజేసి అల్లశక్తులైదుగూడి - పళ్లెరంబుజేతబూని - కొల్లగానుసూక్ష్మవత్తి - మెల్లగానువెల్గబెట్టి॥ మం॥

2 కారణంబనేటిదేహము - కరుగబెట్టిచమురుబోసి యెరుకమరుపులేకయెపుడు - నేకతీరుగానుయున్న - పరమగోప్యధీరునకు॥ మం॥

3 అంగనామణులెల్లగూడి - గంగయమునమధ్యమందు నిస్సంగుడైనరామగురునకు - భంగమేమిలేకజయ॥ మం॥

4 ఇడాపింగళవివరమెఱిగి - నడినాళమందురామగురుని విడిదిజేరి వెన్నెలందు - నిండుబయలునాకుజయ॥ మం॥

5 బట్టబయలటంచునిన్ను - దిట్టముగనమ్మినాను - కొట్టిమాన్పదుర్గణములు - కొదువలేకనూ - గట్టిగానుపాదములు - దిట్టముగనమ్మినాను - అట్టిరామగురుప్రనాథు - సమితమంగళం॥ మం॥

6 పరీధావివత్సరమున - మార్గశీర్షబహుళమందు - ముదియుచుముక్కోటిలోను - సమైక్యమునుబొందుగురునకు। మం॥

7 సోహమనుచునెపుడుతల్లి - అహమనేతంత్రిగూడి - అహంహితయచ్చుకోల - రామగురునకుజయ॥ మం॥

8 మేరుశిఖరమందునిలిచి - నట్టియెచ్చుకోలరామ - దేశికావిరాట్టునీవు - కోటిసూర్యనాకుపదము - సూటిగానుచెల్పి నట్టినాటిమంగళం॥

గీ॥ గంగయమునలమధ్యను ♦ సంగమందు
సంగనర్గూడికర్పూర ♦ మంగళములు
లింగమూర్తికినిత్తురు ♦ సంగమెఱిగి
దళితభవదోషవినుకామ ♦ దాసవేష ॥

సురటరాగము - అటతాళము.

మంగళము మంగళం - సద్గురురాయ॥ మం॥

సాంఖ్యతారకయోగ-సరణితెలిపిన-ముఖ్యమైనగురునిముందువేడి-అర్కాగ్నిచక్రముగ - హారతివెలిగించి - సౌఖ్యమొసగు గురుకోటిలింగమునకు॥ మం॥

1 పంచశక్తులబట్టి - పళ్లెమొక్కటిజేసి - సంచితములనెల్ల - చమురుబోసి - యంచితముగ గురు - నాత్మలో వెలిగించి - మించియున్నిటినంటియంటకున్న గురుకోటిలింగమునకు॥ మం॥

2 ఆదివారమురోజు నాత్మలో భానుడై - అందముగ నారువరుసాలతో - నిందువారమునాడు - పొందుగ చంద్రుడై - ముందుఫలము దెల్పిన-గురుకోటిలింగమునకు॥ మం॥

3 అంగములోనున్న - లింగముగనుగొని - సంగములో గురునిసంజ్ఞదెలిసీ - శృంగాటమున వెల్గు - పొంగుచునున్నట్టి నిస్సంగుడైనగురుకోటిలింగమునకు॥ మం॥

4 ఫాలభాగమందు - వాలలాడుగురు - లీలగనికామదాసు-మేలుగాను - చాలగకర్పూర-జ్యోతివెలుగబట్టి - మూలమిచ్చినగురుకోటిలింగమునకు॥ మం॥

గీ॥ పరముకొఱకుభక్తి ♦ భావంబులోనిల్పి
గురువుపాదసేవ ♦ గుఱిగఁ జేసి
హారతియనరోరి ♦ యాత్మలింగమునకు
దళితదోషకామ ♦ కామదాసవేష ॥

పరిపూర్ణానుభవసీయులగు శ్రీశసగలకోటయాచార్యుల వారు చెప్పినతత్వములు.

సురటరాగము - అటతాళము.

సమ్మితినయ్యా - ఓరామయ్యా - రామబ్రహ్మాం॥ స॥
నమ్మితినయ్యా నా-సమ్మతితోడత - నిమ్మైనరామధర్మ - సొమ్ము జూపేవాని॥ స॥

అనుభవజ్ఞానదీపిక.

1 తల్లిదండ్రిదాత - దైవముగురుడని - యుల్లములోనమ్మి ।
కొల్లగానుంటిని-యెల్లవేల్పులనేమిదలచబోనయ్యాఓరామయ్యా॥ న॥

2 గురుమంత్రగురునిష్ఠ - గురుతునిలుపలేక - మర్మముదెలియక ।
పరుగులుబారేటి - పలువనైతినిగా - ఓరామయ్యా॥ న॥

3 ఆలుబిడ్డలుమీద - నాశలుమదినమ్మి - చాలజన్మాదుల ।
పాలైతిదెలియక-వీలుగాబ్రోవుని - పాలబడితినయ్యాఓరామయ్యా॥ న॥

4 చలముతోడుతనన్ను - ఫలములుదెమ్మని ।
సొలసిసమాధిలో - నిలచియున్నావా - ఓరామయ్యా॥ న॥

5 తమచుట్టుదిరిగిన - దయలేకుండగవెళ్లి ।
భ్రమలబెట్టదలచి - పలుకకున్నావా - ఓరామయ్యా॥ న॥

6 ఎడమకుడినదిరిగె- యిడాపింగళమధ్య- నాడినడుమనుమెరసె-
జాడజూపయ్యా-ఓరామయ్యా॥ న॥

7 హరినిష్టా-హరిదీక్షా - అచ్చుకోలరామ - పరమజూపితివని
స్థిరముగకొల్లింగ - దాసుడనైవేడితి - ఓరామయ్యా॥ న॥

అనుభవపద్యములు.

సీ॥ నిత్యంబుసత్యంబు ♦ నిఖిలమానవులకు
నిజముగాఁదెలియుట ♦ నిష్టభక్తి
భక్తిభావంబునఁ ♦ బాటించినిలిచితే
భయములన్నియుఁదొలఁగి ♦ జయముఁగల్గు
భయమైనజయమైనఁ ♦ బరమాత్మగురుఁడని
భావించుటేమేలు ♦ పధముతరయ
గురువాక్యమునునమ్మి ♦ గుణములనొకటిగా
సంఘటించుటయోగ ♦ సాధనంబు ॥

గీ॥ ఇంద్రియములమొదట ♦ నిట్టట్టుఁబోనీక
కట్టుఁగట్టిభక్తి ♦ మట్టుపరచి
దివ్యదృష్టిలోనఁ ♦ దీపించిచూచితే
భ్రమతొలగిపోదే ♦ భావమందు ॥

శిలలనుబూజింపరు ♦ మఱిఁ
గలనైన ననునన్యదృష్టిఁ ♦ గాంచరుమదిలోఁ
విలసిల్లుచు ♦ గురుభక్తినిఁ
దలఁపుచుఁబూజింపుచుంద్రు ♦ ధన్యాత్ములిలన్

గీ॥ తారకంబె మొదలు ♦ తత్త్వమార్గమునకుఁ
దారకంబువలనఁ ♦ దనువుఁగగ్గెఁ
దారకంబుఁదనకు ♦ ధర్మంబుఁదెల్పును
తారకంబుఁదెలియ ♦ ధన్యుఁడగును॥

సీ॥ మునుచెప్పినట్టియా ♦ మూలనాతారక
ధ్వనిలోనఁగలిపియుఁ ♦ దలఁగకెపుడు
హంసంబులనియెడు ♦ నక్షరంబులు రెండుఁ
బట్టిదానినొనరించి ♦ ప్రజ్ఞమీఱ
నలయజపింపని ♦ యనురెంటిలోఁగూడ
సోహంభావంబునఁ ♦ జోద్యమలర
హంసోహమనుమను ♦ సం[illegible]గుచు
నుచ్ఛ్వాసనిశ్శ్వాస ♦ కూతమగుచు॥

గీ॥ నిరువదొక్కవేయునార్నూఱు ♦ నలమిహంస
కేయిఁబవళులిట్లాల సంచరించుచుండు
నజపగాయత్రియనిదీని ♦ ననఁగవలయు
నాత్మయనఁగనువాసమే ♦ యనిలమునకు॥

సీ॥ నాసికాగ్రముమీఁద ♦ నయనద్వయంబుల
నను[illegible]జ్ఞాన ♦ నయనమందు
నదెజ్ఞానచక్షువు ♦ నదెస్వయంబగుజ్యోతి
యదెయాశిలమునకు ♦ నాశ్రయంబు
నదెరుద్రచక్షువు ♦ నదెయమృతపుఁబక్ష-
నదెబ్రహ్మమనఁదగు ♦ నాత్మలోన
నదెస్వప్రకాశంబు ♦ నదెచిన్మయాకార
మదెసర్వసాక్షియై ♦ యలరుచుండు॥

గీ॥ నట్టివెల్తుఁగనుఁగనుఁగొని ♦ యాత్మలోన
సూర్యచంద్రాదులనుఁనొక్క ♦ చోటఁజేర్చి
సూక్ష్మద్వారంబుఁగనుఁగొని ♦ సూటిగాను
ముక్తిఁగాంతురుపెద్దలా ♦ మోదమలర ॥
క॥ ముద్రలకందని ♦ దదియే
తద్రూపములందుఁబడక ♦ తానొక్కటిగాఁ
జిద్రూపంబై ♦ వెల్గుచు
భద్రముగానుండుమట్టి ♦ పథముంగనుఁడీ॥

శ్రీమండె నరసదాసుగారు చెప్పినతత్త్వము.

కాంభోజిరాగం - అటతాళము.

చూడరారెవిూర్వనకలరిగ - నాడుచుబాడుచుహరిభజనా-వాడ వాడలను జేరెలుపుపుష్పలు-చూడగలిగెనదిహరిభజనా॥ చూ॥

1 మింటికిమంటికిరెంటికినడుమను - అంటకయున్నదిహరిభజనా-ఇంటిలోననారెంటికిపైగను - కంటితోజూడరెహరిభజనా॥ చూ॥

2 కోపతాపములుకోసివేసికొని - చూపునిలిపినదిహరిభజనా-పాపలకావలనాపోజ్యోతిని నిలిపిచూచినదిహరిభజనా॥ చూ॥

3 ఇడాపింగళను కోడుబాడుకొని-జాడలుగన్నదిహరిభజనా_మేడ లోపలను-కోడెపామునాడించిచూచినది హరిభజనా॥ చూ॥

4 అంచితముగగురు - చెంతజేరుకొని - సంచితముడుగుటహరి భజనా_అచ్చుకోలరామయ్యనుగని-దాసులమైనదిహరిభజనా॥ చూ

5 అండపిండబ్రహ్మాండములోపల - నిండియున్నదిహరిభజనా॥ మండెనరసాదాసునిమదిలో - మరువకయున్నదిహరిభజనా॥ చూ॥

ఇరపాని బాలదాసుచెప్పినతత్త్వములు.

హిందుస్థానికాఫీరాగం - అటతాళము

ఏటికెదురునడువవె - నీ-బూటకంబులుమానవే- కాటూకపక్షుల రెంటి - గలసిమధురముగ్రోలవే॥ యే॥

1 గంగాయమునసరస్వతియు - ప్రాంగేస్థలమునుగోరవే సంగతి

సగ్గు శిలలకాత్తిని - స్థానముసేవించావే॥ ఏ॥

2 పైనాస్నానము జేసి తేనీ - పాపమునెడబాయునా ఆత్మస్నాన ముగోరితేనీ - కందునశ్రీనామము॥ ఏ॥

3 కాశీయాత్రలుజేసితే - నీకర్మమునెడబాయునా వాసిగసహ స్రారదళమున - వరలుకాశినిగోరవే॥ ఏ॥

4 ధరణిలోకోటయ్యార్యుని - దాపునజేరినందుకూ పరముదొర కెనుముక్తియిదిగో - పట్టుమనిబోధించెనూ॥ ఏ॥

5 వాసిగనిరపానిబాల - దాసునిదయజూడరా భాసురమ్ముగ పరమపదవికి - దోసిలొగ్గియుంటిరా॥ ఏ॥

కాంభోజిరాగం - ఆదితాళము.

1 అందరుశ్రీరామయందరు - శ్రీరామచంద్రా॥ అ॥ అందరుశ్రీ రామయందురు - యిందులోననెవరినిబ్రోతు వింటిరేశనాకుగల్గిన - సంది యమ్ముదీర్చుతండ్రీ॥ అం॥

2 దండిలుబుడుధనముకాసించీ - శ్రీరామచంద్రా॥ ద॥ దండిలు బుడుధనముగోరి - వడ్డికివడ్డీలుబెంచి - వడ్డికొచ్చినసొమ్ముబెట్టి - వాహ నాలుచేయించుచు॥ అం॥

3 చోరుడుపరధనముగోరియూ - శ్రీరామచంద్రా॥ చో॥ చోరు డుపరధనముగోరి - చోప్పించికన్నమువేసి - దొరకితేనుధనమునాకు- ధన్యుడననుకొందురయ్యా॥ అం॥

4 స్నానసంధ్యజపముజేసియు - శ్రీరామచంద్రా॥ స్నా॥ స్నాన సంధ్యజపముజేసి-పన్నుగాసినామముదలచి - పన్నగేంద్రునిదాసునిజూచి యిల్లువెళ్లగొట్టుదురయ్యా॥అం॥

5 భక్తులామనిపొగడుచుందూరు - శ్రీరామచంద్రా॥ భ॥ భక్తు లామనిపొగడుచుందురు - యుక్తియేమొతెలియాలేక - చక్కనిస్త్రీలను జూచివెక్కసములాడుచుందురు॥ అం॥

6 ధరణిలోకోటయ్యాగురూని - శ్రీరామచంద్రా॥ధ॥ ధరణిలో కోటయ్యాగురువి - దాపుజేరివేడాగాను - ఓరికాకికోవెలరెండు - క్రమ ముదెలుసుకనడువామనెను॥అం॥

7 వాసిగానాగయ్యాదాసూనీ - శ్రీరామచంద్రా॥వా
నాగయ్యాదాసుని - వాత్సల్యామునబ్రోతువని - ఆశపాశమునా .వేసి-
దోసిలొగ్గియున్నాతండ్రి॥ అం॥

ఉయ్యూరు రామదాసు చెప్పిన తత్వములు.

నాదనామక్రియరాగము - అటతాళము.

నీవూవెళ్లేనాడు నీవెంటరారెవరు - నిజముగతెలుసుకో మనసా ।
నీవెంటపదుగురు - నినుబట్టనలుగురు - నినుసాగనంపురు మనసా॥ నీ॥

1 ఇంటిముందర యింటివెనుక - నీదుబలగమెకాని - నీతోటిరా
రెవరు మనసా । నోటిమేళాలాతో రొమ్ముతప్పెట్లతో - నినుకాటికంపు
దురు మనసా॥ నీ॥

2 ఇండ్లువాకిండ్లు - గట్టించితివనుచూ నీవెందుకులికేవు మనసా।
నీలోనవెలిగేటి - జ్యోతిచల్లారితే నిన్నుంచరేయింట మనసా॥ నీ॥

3 కఫముపైకెగదట్టి - కనులూమూసుకపోయి - కడుకష్టపడు
చుంటే మనసా । హెచ్చుగధనము నీ-వెచ్చాటదాచితివో - చెప్పామందు
రునిన్ను మనసా॥ నీ॥

4 తొమ్మిదివాకిళ్ల-తోలుమొముకలతిత్తి- త్రుంగిపోవుకురుంగు
మనసా - భార్యాబిడ్డలమీద - భ్రమలుచూరవిడచి - హంసోహమను
చుండుమనసా ॥

5 తొలిజన్మముననీవు జేసినపుణ్యమున-నరజన్మగలిగేనుమనసా ।
మలిజన్మమునుమరచి- నరహరినినమ్మితే-ముందుజన్మము లేదుమనసా ॥నీ॥

6 పాలుపంచదారా మాంసభక్షణజేసి - మేలకండలుబెంచ
మనసా-కూలిపోయినవెనుక-కాటిపాలేకాని-కొనసాగబోవలెమనసా ॥నీ॥

7 కొల్లిపరపురమందు-శనగాలకోటయ్య-గురునిపదములునమ్మ
మనసా।చల్లగానుయ్యూరిరామదాసుకోర్కె-సఫలముజేయావేమనసా ॥

కీర్తన   నాదనామక్రియరాగము - అటతాళము.

ఎందువెదకినగానరానిది - బిందుసృష్టికిముందునున్నది - ఎక్కడున్నదిచూడరా - దానర్థమేమొచెప్పరా॥

1 ముందువెనుకనిండియున్నది - సందుగొందులుదిరుగుచున్నది। పొందుగాసద్గురునిపాదము - లందునామరినిలిచియున్నది॥ ఎం॥

2 నాటలేదుమూటలేదు - యొంచినాయేడింటలేదు- ఒంటిస్తంభముమేడమీదను జంటకోపులనంటియుండెను॥ ఎం॥

3 శాస్త్రవాదులకందరానిది - సూత్రవాదులజెందరానిది।యాత్రలందునగానరానిది - మంత్రములకుదొరకకున్నది॥ ఎం॥

4 ఏమిలేనిదియేమిగానది - లోకమంతాయెరిగియున్నది। తామసములేకుండనాకస - వీధులందునదిరుగుచున్నది॥ ఎం॥

5 ఎండవానకుజడియకున్నది - నిండుబయలులోనిలిచియున్నది। అండపిండాజాండమంతానిండినిబిడీకృతముగనున్నది॥ ఎం॥

6 ఎంచిచూచితేనేమిలేనిది - పంచభూతములందునున్నది_అంచితంబుగకోటయార్యుని - అండజేరినిండియున్నది॥ ఎం॥

7 ముందుగాఉయ్యూరు-రామదాసుహృదయామునిండీ-పొందుగాపరమందజేసి - సందులేకానిండియున్నది॥ ఎం॥

నాదనామక్రియరాగం - అటతాళము.

వాదభేదములేలరా-గురుబోధదెలియకగాదురా మతవాదులను విడనాడిగతికి - దారియేదోచూడరా॥ వా॥

1 అంటియుంటాదేటిరా-యిక-అంటితిరిగేదేమిరా- అంటియుంటక వెంటనంటి - జంటగిరిగేదేమిరా॥ వా॥

2 పాటపాడేదేమిరా-యిక - ఆటలాడేదేమిరా - పాటయాటల మధ్యనిలిచి - పల్కుబల్కేదేమిరా॥ వా॥

3 చూపునిలిపిందేమిరా - మఱి-చూచిచూడందేమిరా చూపు రూపునేకమైతే - నిల్చిపోయిందేమిరా॥ వా॥

4 దాపుజేరిందేమిరా - దానిరూపుజెలిపిం
తేపతేపకు-పాపనడిపిందేమిరా॥ వా॥

5 నియమనిష్టలులేకయెప్పుడు - సాముజేసిందే
సోమసూర్యుల - చాటనడపిందేమిరా॥ వా॥

6 తెలిసితెలియకవ్రాసితిని-దీని-తెల్లడించుముగురువరా - కొల్ల
లుగగొనియాడుచుంటిని - కోటిలింగగురువరా॥ వా॥

7 ఇంతరహస్యమెఱుంగజేసి - చింతదీర్చితిగురువరా - మంత
నంబునరామదాసుకు - మహితపదవియందెరా॥ వా॥

యదుకులకాంభోజిరాగం - అటతాళము.

పెద్దలనుచుజెప్పరాదు-పెద్దయెగ్గులవలెదిరిగెమొద్దులానెల్లా॥ పె॥

1 ఈషణత్రయమూలజిక్కి - చాలరోషపంతములాచే - రూఢి
గాంచనివారిగా॥ పె॥

2 కామాదులనుద్రుంచలేకా - బల్-నీమనిష్ఠలాచేసిగ్గేటివారిగా॥

3 వాదాములాడుచునెపుడూ - పాప-బాధలుమాన్పేటి - బోధ
చెలియనివారిగా॥ పె॥

4 గురువులదూషింపుచుండీ-గుస్తు-నెఱుగకతిరిగేటిహీనులౌవారిగా॥

5 పెద్దలదారిమెఱుగక-వారి-రద్దిపరచుచుబ-ల్లద్దరించెటివారిగా॥

6 పట్టువిఘుపులవెంటీ - చెలియ-కట్టుమాటలచేత - పొట్టగడి
పేటివారిగా॥ పె॥

7 రంగైనయీతనువునందు - వెలుగు-లింగాన్నిగానక - పొంగి
తిరిగేటివారిగా॥ పె॥

8 ధరణిలోకోట్లింగగురునీ - పరమ-తారకనామమంత్రామెరు
గనివారిగా॥ పె॥

9 వ్రాసిగానుయ్యూరిరామ - దాసు - వాసనచెలియక పరిహా
సించెడువారిగా॥ పె॥

నాదనామక్రియరాగం - అటతాళము.

బోధతెలుపుముగురునరా-మాబాధతీర్చుము గురువరా - గురు-
పాదములుపూజింతుమూ - ఖలుల - వాదములుజాలింతుము॥ బో॥

అనుభవజ్ఞానదీపిక.

1 క...లిమాయలకు లోబడియుమేము - గానకుం... గురువరా
ముల్ద్రని
2 ...నట్టిగురు - స్మరణదెల్పుము గురువరా॥ బో॥
దిః ఆశపెట్టిశత్రులార్గురు - మోసగించిరిగురువరా - ఆశత్రులను
... వ - మిాశ స్త్రామిమ్ముగురువరా॥ బో॥

3 చదువుసంపదరూపయౌవన - కులమదంబుగురువరా - ఈధా త్రిలోపలమమ్ముజేరి - బాధపెట్టును గురువరా॥ బో॥

4 జపతపంబులు జేయలేకమిా - సరసజేరితి గురువరా - చపలముడిగేయుపముదెల్పి - కృపనుజూడుముగురువరా॥బో॥

5 తొమ్మిదిద్వారములకొంపను-నమ్మిచెడితిమిగురువరా- యిమ్మహినికోటయమహాత్మ - యేలుమురామదాసునీ॥ బో॥

మంగళహారతి.

సురటరాగము - అటతాళము.

మంగళం మంగళం - సద్గురునకు॥ మం॥

మంగళమనుచు - పుణ్యాంగనమణులెల్ల- పొంగుచుసంతోషమమరగనూ - అంగనలెల్లాను- గంగయమునలమధ్య - శృంగారముగనున్న రంగైనగురునకు॥ మం॥

1 ఆధారస్వాధిష్ట మణిపూరచక్రముల-కాదిలోనాడేటి యార్యునకూ - వాదభేదమువిడచి- బోధరూపకమైన సాధుసద్గురునకు- మేదినిలో జయ॥ మం॥

2 సగుణనిర్గుణమూాల-సదసత్తులనుగాక-జగమంతానిండియు-సత్పురుషుడై - గగనాతీతుడగుచు - గనులాకువశ్యుడై- యోగాతీతుడైననిత్యునకు జయ॥ మం॥

3 స్థిరముగకొల్లిపుర - వరమునవెలసిన - గురుకోటయార్యునీ కోరినిల్పి - సుధుచిరమదితోడ - పరమునొసగమని - నిరతముకామదాసు-మరువకగురునకు॥ మం॥ శ్రీ శ్రీ శ్రీ.

సర్వం శ్రీ సద్గురువార్పణమస్తు.